# ప్రార్థన
# 8

## దైవికమైన నడిపింపు, 2

గిద్యోను యొక్క గొర్రెబొచ్చును జ్ఞాపకం చేసికో. నడిపింపుకొరకు మనం ప్రార్థించుతూ, దేవుని జవాబుల కొరకు మనం ఎదురు చూడాలి. ప్రార్థనను విని దేవుడు దానికి ప్రతిఫలం యిస్తాడు గనుక ప్రార్థన శక్తివంతమైనది. శక్తివంతమైనదానిని చాల తేలికగా అపార్థం చేసికొని, దూషిస్తాం. ఇది ప్రార్థనను గూర్చిన వాస్తవమైయున్నది. లేఖనాల్లో చాల అరుదుగా దేవుడు దైనికంగా ప్రతినిత్యం సందేశాన్ని యిచ్చినట్టు కన్పిస్తుంది. ఇది సహజమే. ఆయన మన మనోభావాలను బట్టి నడిపించడన్నది వాస్తవం. మనం ప్రార్థిస్తాం, మనం వేచియుంటాం, మనం సేవించుతాం. మనం దేవుని యందు నమ్మికయుంచాం గనుక ప్రార్థనను నమ్ముతాం. మనం వెలిచూపుతో కాక విశ్వాసంవలన జీవిస్తాం. నమ్మికను బట్టి బ్రదుకుతాము. రుజువునుబట్టి కాదు. ప్రార్థన వలన సయితము మనం దేవుని నడిపించలేం. నమ్మిక ఉంచడానికి మనం నేర్చుకోవాలి, ప్రార్థనలో పట్టుదల కలిగి యుండాలి, విశ్వసించి విధేయులమైయుండాలి. ఎవరియందైనా నీకు విశ్వాసము న్నట్టయితే, అది నిన్ను నీవు అతనికి అప్పగించుకున్నట్టిదే. మనం ప్రార్థించి నట్టు నమ్మిక ఉంచడం, ఆ విన్నపానికి మనకు మనం బద్ధులవడమే. ప్రార్థన "చీకటి ఈల కొట్టి నట్టిది" కాదు – అది "వెలుగువైపుకు నడిచే"లాటిది. విశ్వసింపబడే కర్మ దాని విలువను నిర్ణయిస్తుంది. మనం దేవునియందు విశ్వాస ముంచుతున్నాం.

"నా జీవితపు యావత్తుకు పరిపూర్ణమైన" దేవుని చిత్తమున్నట్టు నవీన మత భేదమొకటి నమ్ముతుంది. యిర్మీయా, బాప్తిస్మమిచ్చు యోహానులవంటి కొందరు బైబిల్లో తమ జన్మకు ముందుగానే పిలువబడినట్టు చెప్పబడ్డారు. ఏదియెలాగున్నా, యిది ఒక ప్రత్యేకతే కాని, సూత్రం కాదు. తాము జన్మింపక ముందే తమపట్ల దేవునికున్న ఏర్పాటును అనేకమంది యువకులు వెదకుతారు. ఈ భావనలో మంచి ఉద్దేశాలున్నా, అందులో చాలా సమస్యలున్నాయి.

ఈ భావన విశ్వాసంతో కావించే జీవిత సాహస యాత్రను అపార్థం చేస్తుంది. విశ్వాసులకు తండ్రియైన అబ్రాహాము మనకు మాదిరి. అతడు దేవునిచే పిలువబడినప్పుడు, అతనికి రహదారి పటం ఇవ్వబడలేదు సరిగదా, రోజురోజుకు చేయవలసిన ప్రత్యేకమైన పనుల వివరాలు అతనికి యివ్వబడలేదు. అతడు తన విశ్వాసపు చేతిని దేవుని హస్తంలో ఉంచాడు. విశ్వాసులైన మనుష్యుల ప్రార్థనలకు బదులివ్వడానికి దేవుడు వస్తాడు, కాని ఆయన దైనిక వివరాలతో రాడు – ఆయన మనతో మన ప్రక్కనే నడువ వస్తాడు. ఆహా, అది ఎంతటి ఘనమైన ఆధిక్యతయై ఉంటుంది!

దేవుడు మనతో నడుస్తున్నాడని ఎరగడం భయంచేత శక్తి హీనం కాకుండ మనలను కాపాడుతుంది. ఒక తప్పు నిర్ణయం, ఒక చెడ్డ పొరపాటు మన జీవితాలను శాశ్వతంగా నాశనం చేయవు. దావీదు "గొప్ప తప్పిదం" చేసిన తరువాత కూడా దేవుడు అతనిని తన వెంట నడువనిచ్చాడు. అబ్రాహాము అనేక తప్పులు చేసినప్పుడు సహితం దేవుడు అతనికి నమ్మకంగానే ఉన్నాడు: లోతు, శారాను గూర్చి అబద్ధం, పట్టుదల, ఇష్మాయేలు. మనం ఆయనకు నమ్మకంగా ఉండనప్పుడు కూడా దేవుడు మనకు నమ్మకంగా ఉన్నాడు. ప్రభువును ఎరుగనని చెప్పిన పేతురు పెంతెకొస్తు దినాన ప్రసంగించాడు. దేవుడు ఎల్లప్పుడు మనకు సమీపంగానే ఉన్నాడు, మేలు చేస్తున్నాడు (రోమా 8:28). మన దేవుడు నూతన ఆరంభముల దేవుడు! ఆహా, ఎలాటి దేవుడు! ఎంతటి కృప! తప్పిపోయినవాడు అంగీకారమునకును, పరిచర్యకును తిరిగి యింటికి రావచ్చు. తప్పిపోవడమే లోకం యొక్క అంతం కావలసిన అవసరం లేదు!

స్వేచ్ఛానుభవంతో ఎదగడానికి దేవుడు మనకు అవకాశం యిస్తున్నాడు. దేవునికి బానిసలు అవసరం లేదు – ఆయనకు కుమారులు కావాలి. దేవునికి యాంత్రిక మనుష్యులు అవసరం లేదు. క్రైస్తవ్యానికిని, ప్రార్థనకు సంబంధం ఉంది. ఆయన చిత్తప్రకారం మనం జీవించడానికిని దేవుడు మనకు స్వాతంత్ర్యాన్ని అనుగ్రహించాడు. దేవుని రాజ్యం అనేదానికి అర్థం యిదే – మన హృదయంలో దేవుని పరిపాలన. దేవుని చిత్తాన్ని నిజంగా జరిగించ గోరిన వ్యక్తిగా రూపొందడంతో, దేవుని చిత్తాన్ని వివేచించడంతో పోల్చితే – రెండవది అల్పమైన సంగతిగా కన్పిస్తుంది.

ఈ ఉదాహరణను నీవు ఆలోచించు. ఇద్దరు చాల మంచి క్రైస్తవ యువతులలో ఒకదానిని ఎన్నుకోవలసి వచ్చింది. ప్రసంగ వేదికను కోరుకొనక ముందు రెండు స్థానిక సంఘాలు సువార్తికుని ఎదుట ఉన్నాయి. దేవుడు ప్రత్యేకమైన ఆజ్ఞ యిస్తే, లోబడక పోవడం పాపం. ఏరుకొనడానికి దేవుడు మనకు స్వాతంత్ర్యమిచ్చాడు. మనం ఏరుకున్న వాటిలో ఆయన పని చేయడానికి వస్తాడు. దేవుడు ఒకే ఒక ప్రసంగ వేదికను ఏర్పాటు చేశాడు, వివాహానికి ఫలాని స్త్రీని మాత్రమే రాత వ్రాశాడని చాలామంది నమ్ముతారు. కొందరు స్త్రీలు అనేది తప్పు. కొన్ని స్థానిక సంఘాలనేది తప్పు కావచ్చు. క్రీస్తువంటి శీలం పెంచుకొనడానికి మనం ప్రయాసపడినట్లయితే, దేవుడు మనలను దీవించి ఉపయోగించు కోగలడు – మనం ఏరుకున్నవి ఎలాటివైనా సరే! ఇది ప్రార్థన యొక్క నిజమైన మహిమ! మన జీవితమంతటికిని దేవునికి ప్లాను ఉన్నట్టయితే, హైస్కూలులోనుండి బయటికి రాకముందే మనలో అనేకులు దాన్ని నాశనం చేసికొనియుంటారు. వయస్సు వచ్చేవారిలా దేవుడు మనకు అనుమతి యిచ్చాడు. కొన్ని సార్లు మా నాయన ప్రత్యేకంగా చేయమని చెప్తుతాడు, అనేక సార్లు నా నిర్ణయాలకు నేనే బాధ్యుడనుగా చేస్తాడు. ఆయన నా నిర్ణయాలను గౌరవిస్తానని చెప్పి, వాటిని చేసికొనడంలో ఆయన నాకు సహాయం చేస్తాడు. ఇది నా సంబంధం. దేవుడు తన కృపలో "అయోమయాన్ని"కనుగొనేకి, అందుకు తగినదాన్ని చేస్తాడు, ఇది ప్రార్థన యొక్క ప్రభావం. ఇది దేవుని మహిమయైయుంది.

# ప్రార్థన యొక్క అపాయం

## (అపొ. 12:1-17)

> "అతడు (పేతురు) మార్కు అను మారు పేరుగల యోహాను తల్లియైన మరియ యింటికి వచ్చెను; అక్కడ అనేకులుకూడి ప్రార్థనచేయుచుండిరి. ... వారు తలుపు తీసి అతనిని చూచి విభ్రాంతి నొందిరి" (అపొ. 12:12-16).

"నరుడు," "మనోవృత్తి," "వినయం" అనేవి ఒకదానితో ఒకటి సంబంధంగల మాటలు. అపొ. 12లో ఈ మూడును ప్రదర్శింపబడ్డాయి. క్రైస్తవులు నరమాత్రులే. కొన్నిసార్లు క్రైస్తవులు చమత్కారాన్ని గ్రహించగల శక్తి గలవారైయుంటారు. మన క్రైస్తవ పతనాలు మనలను వినయంగా చేస్తాయి. అవన్నీ కలిసిపోతాయి.

ప్రార్థన అపాయకరమైనది. మనం ఈ సత్యాన్ని గమనించం. ప్రార్థన శక్తియైయుంది, ... దేవుడు సర్వశక్తుడైయున్నాడు. ప్రార్థించేవారికి గొప్ప సంగతులు జరుగుతాయి. మనం అడిగేదాన్ని మనం పొందుతాం. మనమందరం జాగ్రత్తగా ఉండాలి! మనం ఏమి అడుగుతున్నామో జాగ్రత్తగా ఉండాలి! "ప్రార్థనలో అపాయమేమి"? అది పని చేస్తుంది! మనం దాన్ని ఎదురు చూడకపోయినా సరే! ప్రార్థన విషయంలో కొంచెం ఎక్కువ శ్రద్ధగా ఉండు – నీవు అడిగేది నీవు పొందవచ్చు!

### ప్రార్థనకు ఎదురు చూడని జవాబు

అపొ. 12:1-17 చదువుదాం. (1) సంఘం ప్రార్థించడానికి కూడింది. ఇది మంచిది. హేరోదుచే యాకోబు హతసాక్షిగా చేయబడ్డాడు. పస్కా పండుగ తరువాత పేతురు చంపబడడానికి బంధింపబడి ఉన్నాడు. సంఘమంతా ప్రార్థించడానికి కూడింది. (2) దేవునికి విన్నపాలు చేరాయి. అక్కడ అత్యవసరత, ఆధారపడడం జరిగింది. వారు రాత్రంతా ప్రార్థన చేయ పూనినట్టున్నారు. వారు సరియైన వ్యక్తి యొద్దకే వెళ్లారు. వారు దేవుని వేడుకున్నారు. ప్రార్థించడానికి మనకు ఏమి కావలసి వస్తుంది? హింసయా? లోపమా? (3) ప్రార్థన ప్రత్యేకించినది. ఒకే ఒక కోర్కె ఉంది – పేతురుని విడిపించడం. అనేక ప్రార్థనలు స్పష్టంగా ఉండవు, సాధారణంగా ఉంటాయి. ఇది ఏకీభవించిన అత్యవసరమైన ప్రార్థనయైయుంది. ఏదియెలాగున్నా, వారు నిజంగా పేతురు యొక్క విడుదల కొరకే ప్రార్థిస్తున్నారా? వారు (యాకోబు మరణాన్ని అంగీకరించినట్టే) దీనిని అంగీకరించ పోవడం లేదా? మనం ఔషధానికి, కాలానికి, పరిస్థితులకు లోనైపోతామా? దేవుడు అసాధ్యాలకు దేవుడైయున్నాడు! సంఘం అపాయకరమైన స్థితినిగూర్చి

హెచ్చరింపబడింది, భయపడింది, అయితే యింతకు నిజంగా వారు ఏమి ప్రార్థిస్తున్నారు?

జవాబు పొందిన ప్రార్థనకు అది స్పష్టమైన నిదర్శనం. యాకోబు చనిపోయాడు, పేతురు బ్రదికాడు ... ఇది ప్రార్థన యొక్క గూఢార్థం. సహోదరులు ప్రార్థించగా, దేవుడు రంగంలోనికి దిగాడు. దేవుడు వారి ప్రార్థనకు బదిలిచ్చాడు. ప్రార్థించే ఈ సంఘాన్ని దేవుడు త్రోసివేయలేదు.

అది చాలా వింతగా ఉంది! తాను కలగంటున్నట్టు పేతురు తలంచుతున్నాడు. మరణాన్ని విధించే చెరసాలలో తమాషాగా పేతురు నిద్రపోతున్నాడు! అది చెంపపెట్టు పరిత్యాగం, ఎదురు చూచేది కాదు. సంఘం ప్రార్థిస్తున్న స్థలానికి అతడు అక్కడికి వెళ్లాడు. ఎక్కడికి వెళ్లాలో అతనికి తెలుసు. స్థానిక సంఘంలో నీవు ఎక్కడ హాజరౌతావ్, సంఘం ప్రార్థించ కూడేదెక్కడ? ఎవరి యింటిలో? ఇప్పుడు పరిస్థితి యింకా "తమాషాగా" మారింది. తన ప్రాణ భయము కొద్ది పేతురు తలుపు తట్టుతున్నాడు. అతడు కేకవేయలేదు, గట్టిగా కొట్టలేదు. రోదే అనేది "ఏమీ కానిది" బానిస పిల్ల తలుపువద్దకు పంపబడింది. – తాను అక్కడ ఉండడంగాని, తన ప్రార్థనలు గాని లెక్కింపబడలేదు. తమాషాగా ఉంది! దానికంటె యింకా ఎక్కువైన తమాషా ఏమంటే, అతడు ప్రవేశించునట్లు ఆమె తలుపు తీయలేదు! తట్టేవానిని అక్కడే ఉంచి, "మన ప్రార్థనలు ఫలించాయి" అని ప్రార్థనా గ్రూపుతో చెప్పడానికి వెనుకకు వెళ్లిపోయింది. వారు ఆమెను పరిహసించి, నవ్వారు. పేతురు తలుపును తట్టుతుంది నిజం కాదట. అప్పుడు "ప్రార్థించే సంఘం" ఆ తట్టడాన్ని, "అతని దూత" అని వ్యాఖ్యానించింది. ప్రార్థించుతున్న సహోదరులు సత్యాన్ని అంగీకరించలేదు, అయినా మూఢనమ్మకాన్ని అంగీకరించారు. వారు "భూతాన్ని" అంగీకరింప సిద్ధపడ్డారు గాని "శరీరాన్ని" అంగీకరింప సిద్ధపడలేదు. ప్రార్థనా కూడికలోనికి ప్రవేశించడం కంటె చెరలోనుండి తప్పించుకొనడమే సులభంగా ఉన్నట్టు పేతురు కనుగొన్నాడు! ఇది మనమీద – మన ప్రార్థనా జీవితాలమీద సమానమైన వ్యాఖ్యానమా? మనం నిజంగా ఏమి ప్రార్థించి ... కనిపెట్టి ... విశ్వసించుతున్నాం? చివరిగా తలుపు తెరువబడింది, పేతురు అక్కడ నిలిచియున్నాడు! వారిది అవిశ్వాసపు సంఘటనలా స్పష్టంగా ఉంది.

## జవాబు పొందిన ప్రార్థనల అపాయం

తమ అనుదిన ఆహారమైన మన్నా విషయమై నిర్గమంలో యూదులు సణిగారు. దేవుడు వారికి పూరేళ్లను దయచేశాడు (సంఖ్యా. 11:31–33). వారి రుచిగల భోజనం యింకను వారి పండ్లలో ఉండగానే, దేవుడు వారిని శిక్షించాడు. ఈ కథ దిగ్భ్రమ కలిగించేదిగాను, భయకంపితమైనదిగాను, హీనపరచినదిగాను ఉంది. దేవుడు మన ప్రార్థనను మన నాశనానికే ఉపయోగింపవచ్చు. సంఖ్యా. 11లోని ప్రజలందరు తప్పిపోయారు. వారు "దౌర్భాగ్యమైన ప్రార్థనలను" సమర్పించారు. (1) ప్రజలు సణిగారు. "చెడిపోయిన పిల్లలవలె" వారు దేవునితో రచ్చచేశారు. మొరపెట్టుకునే విషయంలో జాగ్రత్తగా ఉండు. దేవుని ప్రతీకారం త్వరగాను భయంకరంగా ఉంటుంది. (2) "దయ పొందవలసినవారి" పట్ల మోషే మూలుగులిడినాడు. దేవునియొద్ద అతడు కూడా రచ్చ చేశాడు. తాను విరమించుకొంటానన్నాడు; ఒక బలహీనమైన

ప్రార్థనలో తన్ను చంపుమని అడిగాడు. (3) దెబ్బది మంది పెద్దలు చిక్కునుండి తప్పించుకొనడానికి పిలువబడ్డారు. (4) ఇతర ప్రవక్తలు ప్రవచింపగా "యెహోషువా సహితం" మోషేకొరకు అసూయపడి నట్టున్నాడు. ఇశ్రాయేలు చరిత్రలో యిది భయంకరమైన దినం. దేవుడు మనవి ఆలకించి, తరువాత శిక్షించాడు. ప్రజలు కోరినదానిని దేవుడు యిచ్చినప్పుడు, అది నిజంగా వారిని చంపింది!

నీవు బదులిచ్చిన ప్రార్థనలనుబట్టి స్తోత్రములు
నీవు కాదన్నవాటిని బట్టి స్తోత్రములు–
నేను కొట్టబడిన తుఫానులనుబట్టి స్తోత్రములు,
నీ విచ్చిన వస్తువులను బట్టి స్తోత్రములు–
బాధ కొరకును ఆనందం కొరకును స్తోత్రములు–
నిరాశలో ఆదరణకొరకు స్తోత్రములు.
ఎవ్వడే కొలత వేయలేని కృపకొరకు స్తోత్రములు–
పోల్చడానికి మించిన ప్రేమకై స్తోత్రములు.

దేవుడు ఎంత ఉత్తముడో! ఇశ్రాయేలీయుల యెడల కృపగలవాడై, మోషేతో ఓర్పుగలిగి, డెబ్బదిమంది పెద్దలతో జ్ఞాన రూపుడై, యెహోషువతో ఆయన దయగా ఉన్నాడు.

జవాబు పొందిన ప్రార్థనలలో రాజైన హిజ్కియాది ఒకటి (2 రాజులు 20:14–37; 2 దినవృ. 32:20–26; యెషయా 38:1–8). దేవుని పక్షంగా యెషయా హిజ్కియా మరణాన్ని గూర్చి చెప్పాడు. హిజ్కియా తన ముఖము గోడతట్టు త్రిప్పుకొని ప్రార్థించాడు. అతడు పూర్ణంగా స్వార్థపరుడు కాకపోవచ్చు – తన పనిని అతడు యింకను చక్కపెట్టలేదు, దానిని పూర్తి చేయాలనే కోరికగలవాడైయున్నట్టున్నాడు. తన ఉద్దేశాలు ఏవైయున్నా, దేవుడు అతని ప్రార్థనను ఆలకించాడు, అతని కన్నీటిని చూచాడు. దేవుడు తిరిగి యెషయాను ఒక వాగ్దానంతోను, అద్భుతంతోను పంపాడు. హిజ్కియాకు పదిహేను సంవత్సరాల ఆయుష్షు పొడిగింపబడింది. అతి త్వరలో చనిపోయినవాడు మోషే; చాల ఎక్కువ కాలం బ్రదికినవాడు హిజ్కియా. గర్వం – వినయం కాదు – హిజ్కియాను జయించింది! ఇది ప్రార్థనాస్థలం కాదు. ప్రార్థనకు దేవుడు జవాబు యివ్వడం చూడగా అది మనకు బోధించాలి, మనలను తాకాలి! తనకు అధికంగా యివ్వబడిన సంవత్సరాలలో హిజ్కియా జ్ఞాపక చిహ్నాలుగా ఉన్న అనేకమైన "అహంకారంతో కూడిన తప్పులను" హిజ్కియా చేశాడు. హిజ్కియాతోనున్న శ్లేషార్థమేమంటే – దేవునిచే అతడు ఎంతగా అభివృద్ధి చేయబడ్డాడో అంతగా పాపం చేశాడు.

## సమయమనేది ముఖ్యాంశం

జవాబు పొందిన రమ్యమైన ప్రార్థన మరొకటి లూకా 1లో ఉంది. జెకర్యా ఎలీసబెతులు మంచి, ప్రార్థించే జంట. వారు మగబిడ్డను కోరుకున్నట్టున్నారు. సంవత్సరాల తరబడి వారు ప్రార్థించారు. వారి సమయం దాటిపోయినా వారు యింకను ప్రార్థిస్తున్నారు. జెకర్యా యాజక ధర్మం జరిగిస్తూ ఉండగా, గబ్రియేలు దూత వచ్చాడు. జెకర్యా ధూపం

వేస్తూ ఉండగా, తన కుటుంబము, స్నేహితులు బయట ప్రార్థిస్తూ ఉన్నారు. తన ప్రార్థన వినబడిందని, ప్రతిఫలం యివ్వబడుతుందని గబ్రియేలు యోహానుకు తెలిపాడు. అతనికి యోహాను అనే కుమారుడు కలుగుతాడట. అతడు దేవునిచే బహు ప్రత్యేకంగా ఉపయోగించుకోబడతాడట. ఆ మాటకు జెకర్యా ఆనందించి గంతులువేస్తాడేమోనని ఎవడైనా అనుకుంటాడు. అతడు తప్పిపోయాడు! (1) దేవుడు తన ప్రార్థనకు జవాబు యిస్తాడని అతడు తన అంతరంగంలో నమ్మలేదు. సంవత్సరాల తరబడి అతని ప్రార్థనలు, సందేహంతో నింపబడి ఆచారంగానే కొనసాగాయి. (2) ఎన్నో సంవత్సరాలకు ముందుగా అతని ప్రార్థనలకు జవాబులు పొందాలని కోరుకున్నాడు.

మన ప్రార్థనల్లో ఎక్కువ భాగం మీద కాలపరిమితి పెట్టతాం. సమయమే అంతా. "నేను ముసలివాడను, నా భార్యయు బహుకాలము గడచినది" అని జెకర్యా తెలివిగా బదులిచ్చాడు (లూకా 1:18బి). అతడు దేవునితో యింకను నిరాశగానే వ్యవహరించాడు – అవును, దేవుడు వారి ప్రార్థనలకు బదులిచ్చాడు కాని అది చాలా ఆలస్యమైనట్టుంది! జెకర్యా పలుకులేనివాడుగా చేయబడింది ఆకస్మిక సంభవం కాదు! దేవుని స్తుతించి కృతజ్ఞతాస్తుతులు చెల్లించలేకపోయాడు. "అతని పేరు యోహాను" అని పలకమీద వ్రాసేవరకు అతడు మాట్లాడలేకపోయాడు (లూకా 1:63బి). గుర్తుంచుకో! దేవుని ఆలస్యాలు, దేవుని కాదనడాలు కాదు!

## దేవుడు విని మన ప్రార్థనలకు బదులిస్తాడు

దేవుడు నమ్మదగినవాడు. ప్రతి క్రైస్తవుని మనవి వింటాడు, జవాబిస్తాడు. (1) "లేదు! నేను నిన్ను ఎంతో ప్రేమించి నీకు దానిని యిస్తాను." (2) "లేదు! అప్పుడే కాదు, తరువాత – నీవు సిద్ధంగా ఉన్నప్పుడు." (3) "అవును! నీవు ఎన్నడు అడగవనుకున్నాను." (4) "అవును! ఇంకా ఎక్కువ ఉంది!"

గనుక, ప్రార్థన అపాయకరం! నీవు ఏమి అడుగుతున్నావో జాగ్రత్త. తన పరిచర్య యందు త్వరగా పని చేయుమని నిరాశచెందిన ఒక ప్రసంగికుడు అడిగాడట. ఆ వారానికి తరువాత వారంలో అతడు పనినుండి తొలిగింపబడ్డాడు. "రాజ్యము యొక్క సరిహద్దులను విశాలపరచుము" అని మనం ప్రార్థిస్తాం. అది మనలను మిషన్ ఫీల్డ్‌లోనికి పంపవచ్చు. "నీ సేవలో మమ్మును వాడుకొనండి" అనేవి నిన్ను ప్రతి ఆరాధనా కార్యక్రమాల్లోను యింటింట పరిచర్యలోను నిన్ను నిలుపుతుంది. ప్రార్థన తప్పించుకునేది కాదు, అది విజయం.

మానవాళికొరకు ప్రార్థించడమంటే, బాధకొరకు అడగడమునైయుంది. దేవుడు మనకు వినయమును ప్రసాదించడు గాని, నిన్ను నీవు తగ్గించుకునేలా ఆయన నీకు పరిస్థితులు కల్పిస్తాడు. కష్టకాలంలోనే మనం వినయమును ఓర్పును నేర్చుకుంటాం.

"ప్రభువా, నేను ప్రార్థనయందు నమ్మికయుంచను.
నేను నీయందు విశ్వాసముంచుచున్నాను.
విశ్వాసంతో ప్రార్థన చేయ నాకు నేర్పించండి."